క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి జట్టుకు డోన్ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : అండర్ 17 విభాగంలో స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు డోన్ విద్యార్థి లోహిత్ ఎంపి కయ్యారు. ఈ నెల8న కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో డోన్ పట్టణానికి చెందిన శ్రీసుధ సీబీఎస్‌సీ సిలబస్ స్కూల్ విద్యార్థి లోహిత్ ఉత్తమ ప్రతిభ కనబరి చారు. ఈ మేరకు గురువారం లోహిత్‌ను ప్రిన్సిపాల్ అహ్మద్ నవాజ్‌తోపాటు ఉపాధ్యా యులు అభినందించారు. 14 నుంచి గుం టూరు జిల్లా నరసరావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో లోహిత్ పాల్గొంటారని ప్రిన్సి పాల్ తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నజీర్‌బాషా, మహబూబ్‌బా షా, సురేష్, శివ, అరుణ, వైస్ ప్రిన్స్‌పాల్ రం జాన్‌బీమా, ఒలంపియాడ్ కో ఆర్డినేటర్ పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పి స్తున్న కాటసాని తిరుపాల్‌రెడ్డి

బనగానపల్లె: పట్టణంలోని జమ్మిరెడ్డి కాల నీలో నివాసం ఉంటున్న వైఎ స్సార్‌సీపీ కార్యకర్త శ్రీని వాస ఆచారి గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు గురువారం అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరు పాల్‌రెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మత్స్యకారుల అభివృద్ధికి సహకారం



వెంకటాపురం చెరువులో చేపపిల్లలను వదులుతున్న దృశ్యం

డోన్ రూరల్ : మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందజే స్తుందని జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచం ద్రుడులు పేర్కొన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం చెరువులో గురువారం ఏపీఐఐ ఏటీపీ పథకం కింద 80వేల చేప పిల్లలను వదిలారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి వారికి ఉచితం గా చేప పిల్లలను అందిస్తుందన్నారు. కార్య క్రమంలో మత్స్యశాఖ ఏడీ సంధ్యారాణి, ఇరిగే షన్ ఏఈ హరికృష్ణ, సర్పంచ్ బోయ రాధ, ఎం పీటీసీ గట్టన్న, వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

కోవెలకుంట్ల: గర్భిణులు తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ విద్యాసాగర్ సూచించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీఎంఎస్ఎంపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీగా నమోదైనప్పటి నుంచి ప్రతి నెలా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగా యలు, పాలు తదితర పౌష్టికాహారం తీసుకోడం తోపాటు డాక్టర్ల సూచనలు, సలహాలు పాటించా లన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు గిరిజ, ప్రభావతి, ఏఎన్ఎం అనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వరూప మహా సభకు ప్రధాని మోదీ

డోన్ టౌన్ : హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11వ తేదీన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోరుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో చేపట్టిన మాదిగల విశ్వరూప మహా సభకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఎమ్మార్పీస్ జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య మాదిగ తెలి పారు. విశ్వరూప మహా సభను జయ ప్రదం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని వెంకటనాయునిపల్లెలో డప్పుల ప్రదర్శన చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోరుతూ 29 ఏళ్లుగా చేస్తున్న మాదిగల పోరాటానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఏమ్మార్పీస్ నాయకులు పులికేశవయ్య మాదిగ, పెద్దయ్య, చిన్నరాయుడు, సంజీవ, నాగేశ్వరరావు, యల్లయ్య పాల్గొన్నారు.

సాధువు మృతదేహానికి అంత్యక్రియలు

బేతంచెర్ల: మండల పరిధిలోని గోర్లగుట్ట, గోవిందెన్న గ్రామాల మధ్యన అనాథ సాధువు నారాయణ (60) అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక గురువారం మరణించాడు. స్థానికులు అంత్యక్రియలు నిర్వహించాలని ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వన్నూర్ బాషాను కోరారు. స్పం దించిన ఆయన విషయాన్ని పోలీసులకు తెలిపి సభ్యులతో కలిసి అనాథ మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరాఘవ, యూ సుఫ్, మా బాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



డోన్ : సమావేశంలో మాట్లాడుతున్న మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు



బేతంచెర్ల: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందుతు న్నాయని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరా ములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండల పరిధిలోని చనుగొండ్ల గ్రామం లో ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురు వారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రం లో ఎప్పుడు లేనివిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి గ్రామాలలోనే సచివాలయాలు ఏర్పాటు చేసి సమస్యలను అక్కడిక్కడే పరిష్కారం చేసేవి ధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అలాగే రైతుబరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనం నుంచి పంట అమ్మకం వరకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గ్రామ స్థాయిలోనే సేవలను అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలుచేసి జన రంజకమైన పాలన అందిస్తున్నారని నగర పం చాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమి కమిటీ సభ్యులు మూర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావా లంటే కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు, కౌన్సిలర్లు చింతల నాగిరెడ్డి, షేక్ ముబీనా, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో 38 సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గత టీడీపీ, వైఎస్సార్ పాలనకు తేడాను గమనించాలన్నారు. ఇంటింటికి వెళ్లి వలంటీర్లు, గృహ సారధులు లబ్ధి దారులకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరించ డమే కాకుండా సమస్యలను తెలుసుకోవాలన్నారు.

అంబాపురం గ్రామంలో...

మండల పరిధిలోని అంబాపురంలో ఇన్‌చార్జి ఎం పీడీఓ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో జరిగిన పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కవాలంటే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి, సం క్షేమ పథకాల బోర్డును ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రభు త్వం రూ. 16,78,88,149 సంక్షేమానికి, అభివృద్ధికి ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సింగిల్ విండో అధ్య క్షులు నారాయణ, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరి వెంకటే శ్వర్లు, ఎద్దులన్న, ఖాజా, డక్కి శేఖర్, గోరుమానుకొం డ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జగన్ ఎందుకు కావాలంటే..బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ చలంరెడ్డి

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు



ప్యాపిలి: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

ప్యాపిలి: పారదర్శకంగా అన్ని వర్గాల ప్రజలకు సం క్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోంచెర్వుపల్లి గ్రామంలో గురువారం 'ఆం ధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వివరించారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చిన హామీలు అన్నింటినీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తూరు రాముడు, వైఎస్సార్ సీపీ నాయకులు చం ద్రశేఖర్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, రామకృష్ణ, కంబగిరి రాముడు, అనిల్, బాలస్వామి నాయక్, రామతీర్థం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



కోవెలకుంట్ల : శిరీష కుటుంబానికి చేకూరిన రూ. 4.72 లక్షల లబ్ధిని వివరిస్తున్న నాయకులు



అవుకు: సంక్షేమ, అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించిన కాటసాని తిరుపాల్ రెడ్డి

కోవెలకుంట్ల: సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధా న్యత ఇచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్న తికి పాటుపడిన సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కోవెలకుంట్ల మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి కోరారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పల్లెకు పోదాం' కార్యక్రమం కోవెలకుంట్ల మండలం లోని భీమునిపాడు గ్రామ సచివాలయ పరిధిలో గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగ నన్న గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా పరిపాలనను గ్రామస్థాయిలో వికేంద్రీకరణ చేసి ప్రజలకు అందుబాటులోకి అన్ని రకాల సేవలను తీసు కొచ్చారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథ కాలు వర్తింప చేశారన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించే క్రమంలో వివిధ సంక్షేమ పథ కాల ద్వారా నేరుగా ఆర్థికసాయం అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండ లంలోని భీమునిపాడు గ్రామంలో వివిధ సంక్షేమ పథ కాల ద్వారా 5,468 మందికి రూ. 21.90 కోట్లు, రూ. 5.62 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని అగ్ర గామిగా నిలిపారన్నారు. అనంతరం గ్రామ సచివా లయ ఆవరణలో సంక్షేమం, అభివృద్ధి పనుల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబా లకు చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వెలగటూరు, కంపమల్ల గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, వీరారెడ్డి, ప్రతా ప్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బోధనం బాలనాగన్న, చిక్కే పల్లి ప్రసాదరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నరసింహారెడ్డి, ఓబు లరెడ్డి, అబ్రహం, ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఈఓపీఆ ర్‌డీ రాధిక, ఎంఈఓ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ చెంచయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు చేసిందే.. చెప్పండి..

అవుకు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల సంక్షే మానికి, అభివృద్ధికి ఏం చేసిందో అదే చెప్పాలని వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వలంటీర్లకు సూచించారు. గురు వారం మండల పరిధిలోని అన్నవరంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్ర మాన్ని నిర్వహించారు. నాలుగున్నర ఏళ్లలో అన్న వరం గ్రామం ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.18.89 కోట్లు, గ్రామ అభివృద్ధి కోసం రూ.2.97 కోట్లు ఖర్చు చేసిన వివరాల బోర్డును ఎంపీడీఓ, నాయకులతో కలిసి కాటసాని తిరుపాల్ రెడ్డి ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్ ఎందుకు కావా లంటే కార్యక్రమాన్ని అందరూ కలిసి కట్టుగా ఉండి విజయవంతం చేయాలని అన్నారు. శుక్రవారం నుంచి గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు ఏపీకి వైఎస్ జగన్ ఎందుకు కావాలో వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రామక్రిష్ణవేణి, పీఆర్ఏఈ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు ప్రభా కర్, రాజేష్, ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, మండల సచి వాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు అట్ల పార్థసారథి రెడ్డి, రామచంద్రరెడ్డి, చెన్నప్ప తది తరులు పాల్గొన్నారు.

ప్రజలకు జరిగిన మేలును వివరించాలి



బనగానపల్లె : జగనన్న సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మానసవీణ, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, నాయకులు

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాల నలో ప్రజలకు జరిగిన మేలును, అభివృద్ధిని వివరిం చాలని ఎంపీపీ మానసవీణ, జెడ్పీటీసీ సబ్బలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి తెలి పారు. సర్పంచ్ ఈసారి యల్లమ్మ అధ్యక్షతన గురు వారం బనగానపల్లె ఒకటవ సచివాలయంలో 'పల్లెకు పోదాం... ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం జరిగింది. సచివాలయంలో జరిగిన అభి వృద్ధి పనులు, సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. అదేవిధంగా వైఎస్సార్ సీపీ జెండా ఎగుర వేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రతి ఇంటికీ పార్టీలకు అతీతం గా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరడం జరిగింద న్నారు. ఈ విషయాన్ని వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్య క్రమం ద్వారా బూత్ కన్వీనర్లు, గృహసారథులు, వైఎ స్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వలంటీర్లతో కలిసి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాలకు వైఎస్సార్‌సీపీ పాలనలో చేకూరిన లబ్ధిని ఆధారాలను చూపించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాల్సిన అవసరాన్ని వివరించాలని సూచిం చారు. ఎంపీడీఓ శివరామయ్య మాట్లాడుతూ బనగాన పల్లె పట్టణంలో 12 వేల కుటుంబాలకు రూ.129 కోట్లు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధి దారుల ఖాతాలో జమ అయ్యిందని చెప్పారు. మం డల కో ఆప్షన్ సభ్యులు అనిల్‌హుస్సేన్, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్ జాహెద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, డాక్టర్ మహమ్మద్‌హు స్సేన్, వెంకట్రామిరెడ్డి వైఎస్సార్‌సీపీలో జరిగిన అభి వృద్ధితో పాటు టీడీపీ పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. కార్యక్రమంలో పం చాయతీ ఈఓ ఖలీల్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్ తోటబుచ్చిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయ కులు సురేష్, యల్లయ్య, రోబో, ఈశ్వర్‌నాయక్, బాలు, కంబగిరి తదితరులు పాల్గొన్నారు.



కొలిమిగుండ్ల : సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు గుర్విరెడ్డి, నాయకులు

కొలిమిగుండ్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు వివరించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అం బటి గుర్విరెడ్డి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం లో భాగంగా గురువారం కొలిమిగుండ్లలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వం వచ్చాక నాలుగున్నరేళ్ల కాలంలో కొలి మిగుండ్ల ఒకటో గ్రామ సచివాలయం పరిధిలో సం క్షేమ పథకాల రూపంలో లబ్ధిదారులకు రూ.19.54 కోట్లు లబ్ధి చేకూరిందని చెప్పారు. ఏపీకి జగనే ఎం దుకు సీఎం కావాలనే కార్యక్రమాన్ని వలంటీర్లు, గృహ సారథులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాముడు, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, సచివాలయ కనీ ్వనర్లు బీగాల వెంకటసుబ్బయ్య, ఎంకె నాయుడు, వైఎ స్సార్‌సీపీ నాయకులు పేరం సూర్యనారాయణరెడ్డి, ఉలవల నరసింహుడు, వెంకటేశ్వరరెడ్డి, పంచాయితీ కార్యదర్శి భాస్కర్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధే మళ్లీ జగనన్నను సీఎం చేస్తుంది

సంజామల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరే ళ్లలో పేదల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసిందని, రాష్ట్రంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధే మళ్లీ జగన న్నను సీఎం చేస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అద నపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, సంజామల మండల ఎంపీపీ పోచా రమాదేవి తెలిపారు. గురువారం మండల కేంద్రం సంజామల సచివాలయంలో నిర్వహించిన 'పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్'న్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ అభివృద్ధి డిస్‌ప్లే బోడ్డును ఎంపీడీఓ నాగకుమార్, మండల స్థాయి అధికారు లతో కలసి గుండం సూర్యప్రకాష్ రెడి,ఎంపీపీ పోచా రమాదేవి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లడుతూ వైఎస్సార్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యనిస్తూ సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. సంజా మలలో సంక్షేమం, అభివృద్ధికి దాదాపు రూ.33.83 కోట్లు అందిందనన్నారు. అనంతరం బస్‌స్టాం డ్‌లో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కారించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా రమాదేవి, లింగందిన్నె సచివాలయ కన్వీనర్ అన్నె శివరామిరెడ్డి, వలంటీర్లు, గృహసారథులు తది తరులు పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం, ఎంపీపీ పోచా రమాదేవి

ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న చేస్తున్న దృశ్యం

బనగానపల్లె: మండలంలోని మేజరు గ్రామ పం చాయితీ పలుకూరు ఎస్సీ కాలనీలో రూ.90 లక్ష లతో 2 లక్షల లీటర్ల సామర్థ్యం ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతామని, ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్‌లు ఇవ్వడం జరుగుతుంద న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి సుమలత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంతరెడ్డి, ఏఈ సాయి కృష్ణ, ఈఓ శ్రీనివాసులు, నాయకులు మండ్ల సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, బాలుడు, రామాంజ నేయులు, శ్రీనివాసులు, రాముడు, వెంకటేశ్వర్లు, మురళి, సాలయ్య, ప్రసాద్, బలరాం, సుబ్రహ్మ ణ్యం తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి తంగమణి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి తంగమణి

డోన్ టౌన్ : చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, అప్పుడే న్యాయం జరుగుతుం దని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసు కమిటీ చైర్మన్ తంగమణి ప్రజలకు సూచించారు. జాతీయ న్యాయ సేవా దినో త్సవాన్ని పురష్కరించుకుని గురువారం స్థానిక కోర్టు భవన ఆవరణలో నిర్వహించిన సదస్సులో జడ్జి ప్రసంగించారు. న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉంటే ప్రజలకు సమ న్యాయం జరుగుతుంది, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుపేద లకు ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. లోక్ ఆదాలత్ కార్యక్రమం ద్వార కక్షిదా రులు రాజీ అయితే కాలయాపన ఖర్చు లేకుండా కేసులను త్వరిత గతిన పరిష్కరించుకోవచ్చ న్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిరాధ రణకు గురి చేయడం కూడా చట్టరీత్యా నేరం అన్నారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన కస్తూర్బా విద్యార్థినులకు జడ్జి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హనీషా, బార్ కౌన్సిల్ కార్యదర్శి శేషశయనరావు, లీగల్ సర్వీసు కమిటీ సభ్యులు నరసింహులు, న్యాయవాదులు శ్రీనివాసులు, వేణుగోపాల్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, రాముడు, మద్దయ్య, బాలమద్దయ్య, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నవాబు మీర్ ఫజల్ అలీఖాన్ జయంతి

బనగానపల్లె రూరల్ : స్థానిక కార్పెంటర్స్ ఉడ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో బనగాన పల్లె చివరి నవాబు మీర్‌ఫజల్ అలీఖాన్ 122వ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చాన్‌బాషా మాట్లాడుతూ నవాబు విగ్రహాన్ని పెట్రోల్ బంకు సర్కిల్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ నాయకులు మహమ్మద్‌హుస్సేన్, జమీందారు, వలి, ఖాదర్‌బాషా మహబూబ్ బాషా, అసీఫ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బేతంచెర్ల: మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు ఏడీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహక రించాలని కోరారు.

పాత మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఐసీడీఎస్ పీడీ

డోన్ రూరల్ : పట్టణంలోని స్థానిక పాత మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం ఐసీడీఎస్ పీడీ నిర్మల పరి శీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఐసీడీఎస్ కార్యాలయంలో సరైన సౌకర్యాలు లేనందున పాత మున్సిపల్ కార్యాలయం లోకి మార్చాలనే ఉద్దేశ్యంతో పరిశీలించామన్నారు. ఆమె వెంట ఐసీడీఎస్ సీడీపీఓ షంషాద్‌బేగం, సూపర్ వైజర్లు పరమేశ్వరి, పద్మావతి, రాధ ఉన్నారు.

బేస్‌బాల్ శిక్షణ ప్రారంభం

బనగానపల్లె రూరల్ : మండలంలో నందవరం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి బేస్ బాల్ అండర్-14 బాలబాలికల శిక్షణను గురువారం స్కూల్ హెచ్ఎం బయ్యన్న, కైప జెడ్పీ స్కూల్ హెచ్ ఎం భాస్కర్‌రెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ వరకు జరిగే శిక్షణ కార్యక్రమంలో క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు సూచించే మేలకువలు పాటించి రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని సూచించారు. కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, దాదాపీర్,హరికృష్ణ,,షెక్షావలి పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లెలో చింతకుంట ఓబులమ్మ నాటుసారా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ షేక్షావలి గురువారం తెలిపారు. 12 లీటర్ల నాటుసారా స్వా. దీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

రాజకీయ నాయకులు సహకరించాలి

- ఆర్డీఓ వెంకటరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ టౌన్ : తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొం దించేందుకు అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆర్డీఓ వెంకటరెడ్డి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురు వారం ఓటర్ల జాబితాపై అఖిల పక్ష రాజకీయ పా ర్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అర్హత కలిగన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఫారం 6ను ఉపయోగించి ఓటు హక్కు పొందాలన్నారు. తొలగింపులు, మార్పులు చేర్పులకు ఫారం7,8లను ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం గత కొద్ది రోజులుగా ఇం టింటికి తిరుగుతూ సిద్ధం చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అఖిల పక్ష నాయకులతో చర్చిం చారు. ఈ జాబితాపై ఎవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. సమావేశంలో డోన్, ప్యాపిలి తహసీల్దార్‌లు విద్యా సాగర్, చంద్రశే ఖర్‌వర్మ, బేతంచెర్ల డిప్యూటీ తహసీల్దార్ సత్యదీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు జెడ్పీటీసీ బద్దల రాజ్‌కు మార్, మల్లెంపల్లె రామచంద్రుడు, టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, వలిసెల రామకృష్ణ, బీజేపీ నాయకులు వడ్డే మహారాజ్, రాజశేఖర్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

'పల్లెకు పోదాం' విజయవంతం చేయాలి

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న 'పల్లెకు పోదాం' కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఈఓ గోపీనాథ్ తెలి పారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో పట్ట ణంలోని ఐదు గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వలం టీర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్లు ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధి వివరాలను సేకరిం చాలన్నారు. అధికార బృందాలు ఆయా కుటుంబా లను సందర్శించి ప్రభుత్వ పనితీరు, ప్రభుత్వం నుం చి వారికి చేకూరిన లబ్ధిని వివరిస్తారన్నారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి హరి, వెల్ఫేర్ అసిస్టెం ట్లు సురేష్, పూర్ణ, రజితరాణి పాల్గొన్నారు.

ముగిసిన వరుణ యాగం

బేతంచెర్ల: మండల పరిధిలోని మద్దిలేటి నరసిం హస్వామి ఆలయంలో లోక కళ్యాణర్థం చేపట్టిన వరుణ యాగం పూర్ణాహుతితో గురువారం ముగి సింది. ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచం ద్రుడు ఆధ్వర్యంలో వేదపండితులు జ్వాళా చక్ర వర్తి, కళ్యాణ చక్రవర్తి అమృతమంగళద్రవ్యాభి షకం, విశేష ఆరాధన కార్యక్రమాల అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. మూడురో జులపాటు సాగిన వరుణయాగంలో వేదపం డితులు లక్షవరుణ జపాలు, 10 వేల తర్పా ణాలు, సహస్ర ఆహుతులు సమర్పించారు.

రహిమానుపురంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

బేతంచెర్ల: మండల పరిధిలోని రహిమానుపురం గ్రామం ఎస్సీ కాలనీలో గురువారం విద్యుత్ శాఖ సిబ్బంది ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. గ్రామంలో కొన్నిచోట్లు విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని సర్పంచ్ ప్రమీలమ్మ సమస్యను ఎం పీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ సూచన మేరకు విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.